చిలుకా పలుకదాయె
ఎవరు ఏమన్నారె నిన్ను
గూటిలోనా రామచిలుకా
గురుని పాదం చెందెరా! ||చి||

చిలుకా పలుకదాయె
ఎవరు ఏమన్నారె నిన్ను ||చి||

అందమయిన యిల్లురా యిది
బృందావనముందే స్థలమురా
బృందావనములో తిరుగు
చుండే రామచిలుకరా ||చి||

హరిచేతిలోనే ఒత్తి నలిపి
ప్రమిదలోనే నూనెపోసి
ప్రమిదచుట్టూ తిరుగుచుండే
రామచిలుకా! ||చి||

చిలుకా మోసమాయె

ఎవరు ఏమన్నారు నిన్ను

బద్దలల్లిన గూడురా యిది

బ్రహ్మ చేసిన మాయరా

మాయలోనే తిరుగుచుండె

రామచిలుకా!! ||చి||